# తెరవకూడని తలుపు అను ఒక రాజకుమారుడి కథ

కాశీనాథ & కాశీనాథ

ఆ ప్రదేశంలో ఒకప్పుడు ఒక మేడవుండేది.

పైకప్పుకూలిపోగా పెంకుటిల్లు అయింది. ఆతర్వాత గోడలుకూడా కూలిపోగా పాక అయింది. ప్రస్తుతం ఆ పాకకూడా కూలిపోవడానికి సిద్ధంగావుంది.

అందులో ఒక మంచంమీద ఒక అబ్బాయి పడుకుని వున్నాడు. అతనికి జర్వంతో వొళ్ళు వెచ్చగావుంది. పక్కనే అతనితల్లి అరుంధతి కూర్చుని వుంది.

"అమ్మా నిద్రపట్టడంలేదమ్మా" అన్నాడు బాబు.

"ఏం చెయ్యనురా?" అంది అరుంధతి

"ఏదైనా కథచెప్పమ్మా"

"నాకు కథలు రావురా"

"ఏదో కథరాశావు కదమ్మా అదైనాచెప్పు. లేకపోతే రాజుల కథ ఏదయినాచెప్పు" అన్నాడు.

అరుంధతికి చెప్పకతప్పలేదు. రాజకుమారుడి కథ చెప్పడం మొదలుపెట్టింది.

"అనగా అనగా ఒకరాజు. ఆ రాజుకి ఒక కొడుకు ఆ కొడుకు పెద్దవాడయాక పెళ్ళిచేసి పట్టాభిషేకం చేశాడు. రాజు 'నాయనా నువ్వు పెద్దవాడివి అయావు. స్వతంత్రుడివి అయావు రాజ్యం నీ చేతికివచ్చింది. నువ్వు ఈ కోటలో అన్ని ప్రదేశాలకీ వెళ్ళుగాని వుత్తరానవున్న గదికి మాత్రం వెళ్ళకు" అన్నాడు. తర్వాత మంత్రి. సేనాధిపతికూడా అలాగే సలహా ఇచ్చారు....

బాబు కళ్ళుమూసుకుని కథ వింటున్నాడు. అరుంధతి బాబుకేసి ఒకసారి చూసి నిద్రపోవటం లేదని గ్రహించి కథ కొనసాగించింది.

"....వుత్తరం గదిలో ఏముందో తెలుసుకోవాలన్న కుతూహలం రాజకుమారుడికివుంది ఎవరికీ చెప్పకుండా మంత్రి కుమారుడినీ. సేనాధిపతి కుమారుడినీ కలుసుకుని 'తలుపు తెరుద్దామా?' అని అడిగాడు 'తప్పకుండా' అన్నారు వాళ్ళు వుత్సాహంగా.

ముగ్గురుకలిసి ఆ గదిదగ్గరకి వెళ్ళారు గదికి తలుపువేసివుంది కాని తాళం వేసిలేదు ఎవరైనా తియ్యవచ్చు. ముందు చావడికూడా చీకటిగాలేదు. ఎవరికైనా కనపడుతుంది. ఏ మాత్రం ఆలోచించకుండా విలాసంగా తలుపు తెరిచాడు రాజకుమారుడు....! అని ఆగింది అరుంధతి.

"ఏం కనబడింది?" అన్నాడు బాబు ఆత్రుతగా.

"నువ్వు చెప్పు"

"సింహాలూ, పులులూ కనపడ్డాయా?"

"లేదు"

"రాక్షసులు కనబడ్డారా?"

"లేదు. చక్కని అందమైన మహలు, ఉద్యానవనం కనబడ్డాయి. అందమైన అప్సరసలు కనబడ్డారు. శ్రావ్యమైన సంగీతం వినపడింది. తామునుంచున్న చోటునుండి కిందికి మెట్లున్నాయి ఆ మెట్లమీద మెత్తటి తివాసీలు పరిచివున్నాయి. అడుగులు వేస్తోంటే హాయిగా వుంది. గంధపుచెట్లనుంచీ సుగంధం నిండిన గాలి వస్తోంది.

'ఇంత మంచిచోటుకి వెళ్ళదని వాళ్ళంతా ఎందుకన్నారు?' అన్నాడు రాజకుమారుడు. మంత్రికుమారుడికి మంత్రి తెలివిలో కొంత వుంది 'ఇంత చక్కటి స్థలాన్ని చూసినతర్వాత రాజ్యభారం మోయలేవని' అన్నాడు. సేనాధిపతి కొడుకు మాత్రం ఆవేశపరుడు. 'వాళ్ళు అనుభవించినవి మనం అనుభవించకూడదని' అన్నాడు. సేనాధిపతి కుమారుడి మాటలు రాజకుమారుడికి నచ్చలేదు. ఎందుకంటే సహోరాజు తను ఆచరించినవే ఇతరులకి చెప్పే స్వభావం కలవాడు. 'మంత్రి కుమారుడు చెప్పింది సబబుగానే వుందిగాని నాకు నచ్చించదు' అనుకున్నాడు రాజకుమారుడు.

ముగ్గురూ కిందికి మెట్లుదిగుతూ ముందుకు వెళ్ళారు. అమృతంలాగా వున్న ఫలరసాలు, నీరు సేవించారు. కడుపు నిండిపోయింది. ముందుకు నడుస్తోంటే దారి ఏటవాలుగా కిందికి వుండటంవల్ల, వాలుగాలినల నడుస్తున్నట్టే లేదు. అలసట అన్నదే తెలియటంలేదు. గాలిలో తేలిపోతున్నట్లువుంది అలా ముందుకు వెడుతున్నారు....

కథ ఆపి అరుంధతి కొడుకుకేసి చూసింది. కొడుకు ఊకొట్టడంలేదు. కనురెప్పలు బరువుగా మూసుకుని వున్నాయి. ఇంక నిద్రపోయినట్లే అనుకొని లేచింది.

ఒక ముఖ్యమైన పనివుంది. అది వెంటనే చెయ్యాలి.


వెంటనే చూరులో పెట్టిన కాగితాలు బయటికి తీసింది. కొద్దిగా నలిగిన రెండు కాగితాలు పుల్లగుచ్చి వున్నాయి. తప్పులున్నాయేమోనని మళ్ళీ చదివింది.

* * *

ఆ ముగ్గురూ అలా వెడుతోంటే వున్నట్టుండి రాజకుమారుడి శరీరంపై ఆభరణం ఒకటి మాయమైంది. మరికొంత దూరం వెళ్ళాక ఇంకొకటిమాయం అయింది. అలాగేముందుకు వెడుతోంటే ఆభరణాలుమాయమవడంతోపాటు దుస్తులు చిరిగిపోవడం ప్రారంభించాయి. ఆ తర్వాత మంత్రి కుమారుడూ, సేనాధిపతి కుమారుడూ ఎక్కడో దారితప్పిపోయారు

అప్సరసల మొహాల్లో నల్లటిమచ్చలు కనబడటం ప్రారంభించాయి. సంగీతంలో అప

ఆ ముగ్గురూ అలా వెడుతోంటే వున్నట్టుండి రాజకుమారుడి శరీరంపై ఆభరణం ఒకటి మాయమైంది మరికొంతదూరం వెళ్ళాక ఇంకొకటి మాయం అయింది. అలాగే ముందుకు వెడుతోంటే ఆభరణాలు మాయమవడంతోపాటు దుస్తులు చిరిగిపోవడం ప్రారంభించాయి....




శ్రుతులు వినబడుతున్నాయి. గంధపుచెట్ల వాసన తగ్గి వాటికిచుట్టుకున్న పాములు కనబడటము ప్రారంభించాయి దారి మరీ ఏటవాలుగా కిందికిపోతోంది.

రాజకుమారుడికి భయంవేసింది. తోడు ఎవరూలేరు. వెనక్కి వెళ్ళిపోదామని. వెనక్కి తిరిగిచూశాడు. తను చాలాదూరం వచ్చాడు వచ్చినదారి పైకి ఏటవాలుగావుంది. ఎదురు గాలికూడా. చాలాకష్టంఅనిపించింది. అయినా వచ్చినదారిలో పదడుగులు వేశాడు. శారీరక మానసికబలాలు చాలలేదు ఎత్తు ఎక్కలేక ఎదురుగాలి భరించలేక మళ్ళీ వాలుగాలివైపు ప్రయాణంసాగించాడు

రానురాను దారి మరింత ఏటవాలుగా వుండడంవల్ల ముందుకు వెళ్ళడం సులభం. వెనక్కి వెళ్ళడం కష్టంఅవుతున్నాయి బుద్ధి 'వెనక్కి తిరగ' మంటూవుంటే. మనసు శరీరం 'శక్తి లేదు వద్దు' అంటూవుంటే ముందుకునడిచాడు

రెండుమూడుసార్లు బాగాభయంవేసి శక్తి చాలాకూడగట్టుకుని ఆఖరిసారిగా ఫలరసాలు మరింత తృప్తిగా సేవించి వెనక్కి బయలుదేరాడు కాని ఆప్రయత్నం చెయ్యలేకపోయాడు

'ఇంతకుముందేశక్తికూడగట్టుకుని వెనక్కి తిరిగితే బావుండేది' అని ఎప్పటికప్పుడు అనుకుంటూనే ముందుకు నడుస్తున్నాడు

రానురాను ఆకారాలు రాక్షసులుగామారి భయపెట్టడం ప్రారంభించాయి. గంధపుచెట్ల నిండా పాములే భరించరాని దుర్గంధం గులాబీలకు రేకులులేవు. అన్నీ ముళ్లే. ఫలరసాలలో చేదు తెలుస్తోంది. కాని అదేభయాన్ని పోగొట్టి విశ్రాంతినిస్తున్నాయి

నడవలేక పాకడం మొదలు పెట్టాడు. ఆ తర్వాత పొట్టమీద దేకడం ప్రారంభించాడు. ఆ తర్వాత దానికి శక్తిలేదనిపించింది ఎవరైనా తనని మోసుకుపోతే బాగుండుననిపించింది.


దివాకరుని వేంకట సుబ్బారావుగారి రచనలు

(1) శ్రీ భగవద్గీతాతత్త్వము రు. 20-00
(2) శ్రీ సుందరకాండ బ్రహ్మవిద్య–పారాయణక్రమం సంపూర్ణంగా గలది 20-00
(3) మాతృ (సంధ్యా) వందనము–విశేషార్థయుతం 10-00
(4) క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగము 10-00
(5) శ్రీ సుందరకాండ & శ్రీవిద్య-కుండలినీయోగవివరాలు సంపూర్ణంగా గలవు 10-00
(6) దేవీపూజావిధానము -ఉచితము

ప్రాప్తిస్థానం : 25, కాకతీయనగర్, హైదరాబాద్-8

వి. పి. పి లు పంపబడవు

(CA-785)






## పోలిక

"పెళ్ళయిన మూడో రోజునుంచే మన మ్మాయి మొగుడ్ని కొంగున కట్టేసు కుంది" అంది తాయారు, సుబ్బారావుతో

"అవును.... తల్లి పోలిక" అన్నాడు సుబ్బారావు

–ఎ ఆర్. ప్రభావతి (విజయవాడ)

ఆ తర్వాత దారి ఇంకా వాలుగా ఉండటం వల్ల జారిపోవడం ప్రారంభించాడు.

ఎదురుగా ప్రవాహం కనిపించింది. పల్లం లోకి ఉరుకుతోంది. కష్టంమీద ఒక తెప్ప ఎక్కి తేలిపోవడం ప్రారంభించాడు ఆ ప్రవాహం ఒక ఎడారిలో ఆగింది.

ఆ ఇసుకలో, ఎండలో, వేడిగాడ్పుల్లో తీరని దాహంతో పాకుకుంటూ ఒకచోట ఆగిపోయాడు

కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

ఎదురుగా కనపడినది స్మశానం.

* * *

అరుంధతి కథ చదవటం పూర్తిచేసింది. కథ చివర హామీపత్రం రాసింది. ఆ క్రింద ఇలా రాసింది.

ఎడిటరు గారికి,

నేను రచయిత్రిని కాను. ఇంతకు ముందు ఎప్పుడూ కథలు రాయలేదు. ఇక మీదట రాసే ఉద్దేశం కూడా లేదు. ఇదే నా మొదటి కథ, ఆఖరి కథ కూడా. కాగితాలు కొనడానికి డబ్బు చాలనందువల్ల రెండే తెల్లకాగితాలు కొని కాగితానికి రెండు వైపులా రాశాను అలా రాయ కూడదనీ, రాస్తే మీకు కంపోజింగు కష్టం అవుతుందనీ తెలుసు. అయినా తప్పలేదు.

ఇట్లు
అరుంధతి

పి. యస్

ఐ హోప్ సమ్ డిస్సెర్నింగ్ రీడర్స్ విల్ ఎప్రిషియేట్ ది స్టోరీ. ఐ మే నాట్ బి ఇన్ పొజిషన్ టు రిసీవ్ ది రెమ్యూనరేషన్ ఫర్ ది స్టోరీ ఇట్ గివ్స్ మి ఇమ్మెన్స్ ప్లెజర్. ఇఫ్ ఎట్ లీస్ట్ వన్ వేక్స్ అప్ బిఫోర్ ఇటీజ్ టూ లేట్.

విత్ రిగార్డ్స్,
అరుంధతి.



## పంచదార మాటలు

ఎలక్షన్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఆ సభలో మంత్రిగారు మాట్లాడుతున్నారు.

"స్టేజిమీదకి పంచదార తెమ్మంటా రెందుకు ?" అడిగాడు సెక్రెటరీ మంత్రి గారిని.

"ప్రజలకి నాలుగు తియ్యని మాటలు చెప్పాలోయ్...." అన్నారు మంత్రిగారు.

—ఎ. వి. యమ్, (విజయవాడ)

కథని ఫెయిర్ చేసే ఓపిక లేదు అరుంధతికి. అలాగే కవర్లో పెట్టి పోస్టుచెయ్యడానికి వెళ్ళింది.

పోస్టుచేసి తిరిగి వస్తోంది గాని తన వెనక ఎవరో వస్తున్నట్టు గమనించలేదు. అతని చూపులు అరుంధతి మెడలోని బంగారు మంగళసూత్రంపై వున్నాయి. అతని కళ్ళు ఎర్రగా వున్నాయి పూర్తిగా తాగి వున్నాడు. తూలుతూ ఎముకలు బయటపడ్డ శరీరాన్ని ఈడుస్తున్నాడు. అరుంధతి వెనకనేవస్తున్నాడు

* * *

ఇంట్లోకి వచ్చి జ్వరం వచ్చిన పిల్లవాడి పక్కన కూర్చున్న అరుంధతి మెడమీదచెయ్యి పడింది; ఇదివరకటి రోజుల్లో ఐతే 'దొంగ' అని అరిచేది. ఇప్పుడు అరవలేదు. నిర్లిప్తంగా. వెనక్కి తిరిగింది.

బరువుగా అలసటగా చూస్తూ అతను ఆమె మెడలో మంగళసూత్రంపై చేయి వేశాడు. అయిదు నిమిషాల పోరాటం తర్వాత అది అతని చేతికి చిక్కింది.

'ఇంత పోరాటం చేసీ మంగళ సూత్రం కాపాడుకోలేకపోయాను' అనుకుందిఅరుంధతి

అతను తూలుతూ బయటికి వెళ్ళిపోయాడు.

అతను అరుంధతి భర్త. అతని పేరు రాజ్‌కుమార్ ఒకప్పుడు నిజంగా రాజ కుమారుడే కాని అయిదు సంవత్సరాల క్రితం తన మీద తనకు గల నమ్మకంతో - ఇది నన్నేం చేస్తుందిలే అన్న ధైర్యంతో స్నేహితుల ప్రోద్బలంతో జస్ట్ ఫర్ ఫన్ అనుకుంటూ—

'తెరవకూడని తలుపు' తెరిచాడు. ✱


'క్లాసులు ప్రారంభమయినవి'

**1982 ఫిబ్రవరి 20, 21 తేదీలలో**

6వ తరగతిలోనికి ప్రవేశ పరీక్షలు జరుగును.

# సైనిక స్కూలు

## కోరుకొండ, (ఎ. పి.)

★ బాలుర వయస్సు 1982 జూలై 1వ తేదీనాటికి 10-12 సంవత్సరముల మధ్య నుండవలెను డిఫెన్సులోని, ఎక్సు సర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషనులు కలవు.

★ కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి చక్కటి హాస్టల్స్ వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యా సంస్థ

ఫోన్ : 22084



# శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యా సంస్థ)

లలితానందనగర్, రింగ్ రోడ్. గుంటూరు-522006

బ్రాంచి : దాసరివారివీధి, (కనకదుర్గాటాకీసు ఎదురువీధి)

విజయవాడ-2

ప్రతి సంవత్సరము అత్యుత్తమ ఫలితాలకు, సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము.

**ఇంగ్లీషు, తెలుగు మీడియంలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు క్లాసులు కలవు.**

★ P.E.T. లు, హాస్టలు వార్డెనులు కావలెను.